

మాట్లాడుతున్న రాజ్‌గోండ్ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎంపీ సోయం బాపురావు

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఘనంగా జరుపుకోవాలి

ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను గ్రామగ్రామాన ఘనంగా జరుపుకోవాలని రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎంపీ సోయం బాపురావు పిలుపునిచ్చారు. పట్టణంలోని ఆయన నివాసంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా చేపట్టనున్న కార్యక్రమాలను వెల్లడించారు. ఆదిలాబాద్, ఉట్నూర్, ఆసిఫాబాద్‌లో భారీ ఎత్తున వేడుకలు జరగనున్నాయని, ఆసిఫాబాద్‌లో భారీ ర్యాలీ, బహిరంగ సభ ఉంటుందన్నారు. రాయి సెంటర్ల పరిధి లోనూ కార్యక్రమాలను నిర్వహించాలని పేర్కొన్నారు. సంస్కృతీ, సంప్రదాయాలు ఉట్టిపడేలా వేడుకలను నిర్వహించాలని, ఆసిఫాబాద్ లో జరిగే కార్యక్రమానికి జాతీయ, రాష్ట్ర స్థాయి ఆదివాసీ నేతలు హాజరుకానున్నారని పేర్కొన్నారు. ఆదివాసులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు.

సండే స్పెషల్
SUNDAY SPECIAL

ఎన్నెన్నో అందాలు..


నిండు పచ్చదనంతో కనిపిస్తున్న నిర్మల్ ఘాట్ రోడ్స్

తెలంగాణ కశ్మీర్‌గా పిలిచే.. ఆదిలాబాద్ జిల్లా ప్రకృతి అందాలు పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తున్నాయి. వానకాల సీజన్‌లో ఎటు చూసినా పచ్చని కొండలు, జాలువారే జలపాతాలే కనిపిస్తాయి. పచ్చదనంతో పరుచుకున్న దట్టమైన కవ్వాల్ అభయారణ్యం, ఎత్తైన కొండల నడుమ జాలు వారే కుంటాల, పొచ్చెర, గాయత్రి, కనకాయి జలపాతాల హోయలు ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఆదిలాబాద్ జిల్లాలోని అందాలపై 'ఆదివారం ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం...

వివరాలు 7వ పేజీలో...

- పరుచుకున్న పచ్చదనంతో కనువిందు చేసే ప్రకృతి
- ఎత్తైన కొండల నడుమ జాలువారే జలపాతాలు
- చరిత్రకు సాక్ష్యంగా నిలుస్తున్న ప్రాచీన కట్టడాలు
- మరెన్నో ప్రకృతి అందాలు ఆదిలాబాద్ జిల్లా సొంతం
- వానాకాలం సీజన్‌లో జిల్లాకు పెరుగుతున్న పర్యాటకుల తాకిడి


మానవ హక్కుల చైర్మన్‌ను సన్మానిస్తున్న న్యాయవాదులు

న్యాయవాదులు వృత్తిలో తృప్తి పొందాలి

- విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి చంద్రయ్య

ఉట్నూర్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): న్యాయవాదులు వృత్తిని సేవాభావంతో చేస్తే వృత్తిలో తృప్తి దొరుకుతుందని విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి విశ్రాంత మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జి.చంద్రయ్య అన్నారు. శనివారం ఉట్నూర్ మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టును సందర్శించారు. ఈ సందర్భంగా కోర్టును పరిశీలించారు. అనంతరం కోర్టు హాల్‌లో న్యాయవాదులు కోర్టు సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి పలు విషయాల పై చర్చించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు వృత్తిలో రాణించుటకు పాటించాల్సిన విధానాల గురించి అవగాహన కల్పించారు. ఉట్నూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.బాపురెడ్డి,ఉపాధ్యక్షుడు బానోత్‌జగన్‌నాయక్, ప్రధాన కార్యదర్శి బి.జైవంత్‌రావు, కోశాధికారి శ్రీనివాస్, న్యాయవాదులు పవార్ వసంత్‌రావు, కుడెల్లి అశోక్, చంద్రమౌళి, వినోద్, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో రాష్ట్ర స్థాయి యోగా పోటీలు

ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): జిల్లాలో తొలిసారిగా రాష్ట్ర స్థాయి యోగ పోటీలను నిర్వహించనున్నట్లు జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు బాలూరి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగస్ట్ 7, 8వ తేదీల్లో మావలలోని రత్న గార్డెన్‌లో రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీలు జరపనున్నట్లు వెల్లడించారు. శనివారం పోటీలకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. వివిధ విభాగాల్లో 18నుంచి 55 ఏళ్ల వయస్సు గల వారికి పోటీలు జరగనున్నాయని, ఇందులో ప్రతిభ కనబరిచిన వారు సెప్టెంబరు 9నుంచి 13 వరకు చత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని దుర్గ్‌లో నిర్వహించే జాతీయస్థాయిలో యోగాసనా ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపిక అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షుడు అన్వేష్ బాబు, జాయింట్ సెక్రెటరీ సంతోష్, ప్రజీత్, రాకేష్ పాల్గొన్నారు.

క్రీడాకారుడు చరణ్ తేజకు సన్మానం

ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): సబ్ జూనియర్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన పట్టణానికి చెందిన కొమ్ము చరణ్ తేజను టీఎన్‌జీఓఎస్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. బెంగళూర్‌లో జరుగుతున్న పోటీలకు వెళ్తున్న క్రీడాకారుడిని శాలువా కప్పి నగదు బహుమతిని ప్రోత్సాహకంగా అందించారు. ఇందులో యూనియన్ జిల్లా అధ్యక్షులు నంద అశోక్, ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్, రాజేశ్వర్, అరుణ్ కుమార్, సంజయ్, సంతోష్, రజినీకాంత్, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

భార్యకు రూ.కోటి భరణం

ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): జిల్లాకు చెందిన ఓ ప్రభుత్వ ఉద్యోగి తన భార్యకు భరణం కింద రూ.కోటికి పైగా చెల్లించాల్సి వచ్చిన ఘటన ఇటీవల చోటు చేసుకుంది. పట్టణంలోని ఓ కాలనీకి చెందిన మహిళకు నార్నూర్‌కు చెందిన వ్యక్తితో వివాహం కాగా.. కొన్ని రోజుల కిందట విడిపోయారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉండగా.. భరణం కోసం భార్య కోర్టును ఆశ్రయించింది. న్యాయవాది నిఖిలేశ్ తొగరి కేసు వాదించగా.. జిల్లా న్యాయాధికారి కె.ప్రభాకర్ రావు ఆమె ఖర్చులకు భరణం కింద రూ.72 లక్షలు, పిల్లల చదువుల కోసం రూ.70 లక్షలకు పైగా చెల్లించాలని తీర్పునిచ్చారు. దీంతో రూ.72 లక్షల నగదును భర్త కోర్టులో భార్యకు అప్పగించారు.

వెల్‌నెస్ సెంటర్‌లో జీఎం తనిఖీలు

ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): ఈహెచ్‌ఎస్, వెల్ నెస్ కేంద్రాల ద్వారా నాణ్యమైన వైద్యంతో పాటు మందులను అందించేలా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆరోగ్యశ్రీజీఎం డాక్టర్ రాంబాబు నాయక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని వెల్‌నెస్ సెంటర్‌ను ఆయన తనిఖీ చేశారు. దీనిలో భాగంగా మందుల నిల్వలతో పాటు వైద్యుల పని తీరును గురించి అడిగి తెలుసుకున్నారు. వెల్ నెస్ సెంటర్‌కు వచ్చిన రోగులతో మాట్లాడి ఇక్కడి సేవల గురించి ఆరా తీశారు. వెల్ నెస్ సెంటర్‌లో కొన్ని మందుల నిల్వలు లేవన్నట్టు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. నివేదికను సీఈవో దృష్టికి తీసుకెళ్తామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.


మందులను పరిశీలిస్తున్న ఆరోగ్యశ్రీ జీఎం రాంబాబు

పొరుగున ఉన్న.. మహారాష్ట్ర నుంచి అక్రమంగా స్టీల్, సిమెంట్‌ను జిల్లాకు తరలిస్తూ అడ్డగోలుగా అమ్మేసుకుంటున్నారు. జిల్లా కేంద్రంతో పాటు సరిహద్దు మండలాల్లో జోరుగా దో నెంబర్ దందా సాగుతున్నట్లు తెలుస్తుంది. ఏదైనా ఫిర్యాదు వస్తేనే వాణిజ్య పన్నులశాఖ అధికారులు హడావిడి చేస్తున్న ఆ తర్వాత అంతా మాములుగానే మారిపోతుంది. మహారాష్ట్రతో జిల్లాకు పలు రకాల వ్యాపార సంబంధాలు ఉన్నాయి. దీంతో నిత్యం జిల్లా సరిహద్దుల మీదుగా రాకపోకలు సాగుతున్నాయి.

అడ్డగోలు.. దందా



- మహారాష్ట్ర-ఆదిలాబాద్ జిల్లా సరిహద్దు ప్రాంతం

హద్దులు మీరుతున్న.. దో నెంబర్ దందా!!

- జిల్లాలో యథేచ్ఛగా స్టీల్, సిమెంట్ జీరో వ్యాపారం
- మహారాష్ట్ర పటాన్‌బోరీ కేంద్రంగా సాగుతున్న దందా
- తాజాగా స్టీల్‌ను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్న పోలీసులు
- సరిహద్దు చెక్‌పోస్టుల్లో నామమాత్రంగా అధికారుల తనిఖీలు
- ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న 'మహా' వ్యాపారులు
- ఫిర్యాదు చేస్తేనే వాణిజ్య పన్నుల శాఖ అధికారుల హడావిడి

ఆదిలాబాద్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రస్తుతం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పనులు ఊపందుకోవడంతో ఇసుక, ఇటుక సిమెంట్, స్టీల్‌కు భారీ డిమాండ్ ఏర్పడుతుంది. దీంతో స్థానికంగా ధరలు అమాంతంగా పెరిగి పోతున్నాయి. మహారాష్ట్రలో చౌక ధరలకు దొరికే స్టీల్, సిమెంట్‌ను అడ్డదారుల్లో కొనుగోలు చేస్తున్నారు. దీనిని ఆసరాగా చేసుకుంటున్న మహారాష్ట్ర వ్యాపారులు నేరుగా ఇంటి నిర్మాణం వద్దకే స్టీల్, సిమెంట్‌ను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. తాజాగా జిల్లా కేంద్రంలోని రిక్షా కాలనీకి మహారాష్ట్రలోని పటాన్‌బోరీ నుంచి నిబంధనలకు విరుద్ధంగా స్టీల్‌ను సరఫరా చేస్తున్నారన్న సమాచారాన్ని తెలుసుకున్న టూటౌన్ పోలీసులు ట్రాక్టర్‌ను పట్టుకుని పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఇంత జరుగుతున్నా జిల్లా వాణిజ్య పన్నుల శాఖ అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి.

ఆర్డర్‌పై అక్రమ వ్యాపారం

మహారాష్ట్ర వ్యాపారులు సరిహద్దులు దాటి జిల్లాలో స్టీల్, సిమెంట్ వ్యాపార కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. ఆర్డర్‌పై అక్రమ వ్యాపారం చేస్తూ అడ్డగోలు సంపాదనకు ఎగబడుతున్నారు. 'దొరికితే దొంగ లేదంటే దొర' అనే చందంగా అక్రమ వ్యాపారం కొనసాగుతోంది. మహారాష్ట్రలోని పటాన్‌బోరీ పట్టణ కేంద్రంగా ఓ బడావ్యాపారి జిల్లాలో తమ ప్రతినిధుల ద్వారా జీరో వ్యాపారానికి తెరలేపుతున్నారు. ముఖ్యంగా జిల్లా కేంద్రంతో పాటు బేల, జైనథ్, తలమడుగు, తాంసి, భీంపూర్, బోథ్ మండలాలకు యథేచ్ఛగా ఇంటి నిర్మాణానికి అవసరమైన సామగ్రిని తరలిస్తున్నారు. రాత్రీపగలు అనే తేడా లేకుండా ఐచర్, ట్రాక్టర్ వాహనాలలో ఆర్డర్‌లపై సిమెంట్, స్టీల్‌ను తరలిస్తు అమ్మేస్తున్నారు. ఎలాంటి బిల్లులు, అనుమతులు లేకుండానే అడ్డగోలు దందాకు ఎగబడుతున్నారు. ఇంటి నిర్మాణం చేపడుతున్న యజమానులు నేరుగా పటాన్‌బోరీ వ్యాపారులను ఆశ్రయిస్తూ ఇంటి నిర్మాణ సామాగ్రిని కొనుగోలు చేస్తున్నారు.జిల్లా ధరలతో పోలిస్తే మహారాష్ట్ర ధరలకు భారీ తేడాలు ఉండడంతో మహారాష్ట్ర స్టీల్, సిమెంట్‌ను కొనుగోలు చేసేందుకే ఇంటి యజమానులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు.



ఈ ఫొటోలో కనిపిస్తున్న వ్యక్తి ఎల్.గణేష్.. పార్డి(కె)గ్రామం సాత్నాల మండలం. ఈ రైతు ఇటీవల ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిక్షా కాలనీలో ఇంటి నిర్మాణ పనులను చేపడుతున్నాడు. మహారాష్ట్రలో తక్కువ ధరకు స్టీల్, సిమెంట్ వస్తుందన్న ఉద్దేశంతో పటాన్‌బోరీ వ్యాపారిని ఆశ్రయించి క్వింటాల్‌కు రూ.5150 చెల్లించి 22 క్వింటాళ్ల స్టీల్‌ను కొనుగోలు చేశాడు. తీరా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో తూకం వేయగా.. 20 క్వింటాళ్లు మాత్రమే వచ్చిందని వాపోయాడు. అంటే వ్యాపారులు ధర తగ్గించి కస్టమర్లకు తెలియకుండానే ఎంత మోసం చేస్తున్నారో తెలుస్తూనే ఉంది.

జీఎస్టీకి ఎగనామం

మహారాష్ట్ర వ్యాపారులు జీఎస్టీకి ఎగనామం పెడుతు చౌక ధరలకు జిల్లాలో స్టీల్, సిమెంట్‌ను అమ్మేస్తున్నారు. నిత్యం టన్నుల కొద్ది ఇనుప చువ్వలు, పదుల సంఖ్యలో సిమెంట్ లారీలను తరలిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సిమెంట్ అమ్మకాలపై 28 శాతం, స్టీల్ అమ్మకాలపై 18 శాతం జీఎస్టీని చెల్లించాల్సి ఉంటుంది. ఇందులో సిమెంట్‌పై కేంద్రానికి 14శాతం మరో 14శాతం రాష్ట్ర ప్రభుత్వానికి జీఎస్టీ పన్నుల రూపంలో ఆదాయం వస్తుంది. అలాగే స్టీల్‌పై కేంద్రానికి 9 శాతం, రాష్ట్రానికి మరో 9 శాతం జీఎస్టీని చెల్లించాల్సి ఉంటుంది. ఇలా జీరో వ్యాపారంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండిపడుతుంది. ఒక్క రోజులో 50 టన్నుల స్టీల్ విక్రయాలు జరిపితే రూ.4లక్షల ఆదాయానికి గండిపడుతుంది. అలాగే ఒక్కో లారీకి రూ.48 వేల చొప్పున


- పోలీసు స్టేషన్‌లో మహారాష్ట్ర నుంచి స్టీల్‌ను తరలించిన ట్రాక్టర్

(తరువాయి 6వ పేజీలో....)

పోలీసుల సమాచారంతో జరిమానా విధించాం

: గంగామణి, సీటీవో, ఆదిలాబాద్

జిల్లాకేంద్రానికి సరైన బిల్లులు లేకుండా మహారాష్ట్రలోని పటాన్‌బోరి నుంచి స్టీల్‌ను తరలించిన ట్రాక్టర్‌ను పోలీసుల సమాచారంతో పట్టుకున్నాం. దీనికి గాను రూ.46 వేల 350 జరిమానాను విధించాం. వ్యాపారులు సరైన పత్రాలు, అనుమతులు లేనిది వ్యాపార కార్యకలాపాలను కొనసాగించరాదు. బోరజ్ చెక్‌పోస్టులో వాణిజ్య పన్నుల శాఖ చెక్‌పోస్టును ఎత్తివేయడం జరిగింది. ప్రస్తుతం అక్కడ సిబ్బంది ఎవరూ విధులు నిర్వహించడం లేదు.


స్వర్ణ పతకాన్ని స్వీకరిస్తున్న కలెక్టర్ రాజర్షి షా


అవార్డు అందుకున్న కలెక్టర్, ఇతర అధికారులు

జిల్లాకు సంపూర్ణత అభియాన్ పురస్కారాలు

- ప్రతిష్ఠాత్మక పురస్కారం అందుకున్న కలెక్టర్

ఆదిలాబాద్ టౌన్/ నార్నూర్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): కలెక్టర్ రాజర్షి షా మరో ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందుకున్నారు. సంపూర్ణత అభియాన్ సమ్మాన్ సమారోహ పేరిట గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ పురస్కారాలను ప్రకటించగా.. నార్నూర్ ఆస్పిరేషనల్ బ్లాక్‌లో విద్య, వైద్యం, వ్యవసాయం, ఆరోగ్యం వంటి ఆరు అంశాలను పక్కాగా అమలు చేసినందుకు గాను కలెక్టర్ స్వర్ణ పతాకాన్ని అందుకున్నారు. శనివారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా గోల్డ్ మెడల్‌ను స్వీకరించారు. నీతి అయోగ్ ఎంపిక చేసిన 500 ఆస్పిరేషనల్ బ్లాక్‌లలో నార్నూర్ మొదటి స్థానంలో నిలవడం విశేషం. కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ పాల్గొన్నారు. అలాగే, జిల్లా ఇతర అధికారులు డీఆర్డీఏ, వైద్య ఆరోగ్య శాఖ, ఐసీడీఎస్, వ్యవసాయ శాఖ అధికారులకు ప్రతిభ పురస్కారాలు అందిస్తూ గవర్నర్ వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు రవీందర్ రాథోడ్ నరేందర్ రాథోడ్, కె.మిల్కా, నార్నూర్ మండల అధికారులు ఎంపీడీవో గంగాసింగ్ రాథోడ్, సీడీపీవో శారద, ఏపీఎం రమేష్, ఏవో రమేష్, తదితరులు పాల్గొన్నారు.

- అత్యుత్తమంగా నిలిచిన ఉట్నూర్ ఐటీడీఏ

ఉట్నూర్: ప్రజాసంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన సంపూర్ణత అభియాన్ కార్యక్రమం అమలులో ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ అత్యుత్తమంగా నిలిచింది. శనివారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో సంపూర్ణత అభియాన్‌లో భాగంగా సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ పరిధిలోని ఆదివాసీ, గిరిజనుల సంక్షేమం కోసం కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి సంక్షేమ ఫలాలు అందించడంలో అత్యుత్తమ సేవలు అందించిన ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్తా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజ్‌భవన్ అధికారులతో పాటు రాష్ట్ర గిరిజన సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో వైద్య పరీక్షలు

బోథ్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో శనివారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రతపై వైద్య సిబ్బంది అవగాహన కలిగించారు. వంటగది, స్టోర్ రూమ్‌లను పరిశీలించి వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. ప్రతీ మంగళ శుక్రవారం డ్రైడే పాటించాలని, వర్షపు నీరు నిలవకు ఉండకుండా చూసుకోవాలని సిబ్బంది సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ కవిత, సీహెచ్ఓ సాయి ప్రియ, ఏఎన్ఎం సవిత, ఆశా కార్యకర్త, వీణ ఆర్బీఎస్‌కే వైద్య బృందం వారు పాల్గొన్నారు.

బెల్టు దుకాణాలను తొలగించాలి

ఇచ్చోడ, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని సుభాష్‌నగర్ వెళ్లే దారిలో పలు ప్రైవేటు పాఠశాలలు, మీసేవా కేంద్రంతో నిత్యం రద్దీగా ఉండే రహదారి పక్కన ఏర్పాటు చేసిన మద్యం దుకాణాలను తొలగించాలని సీపీఐ మండల ప్రధాన కార్యదర్శి కల్లెపల్లి గంగయ్య అన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అబ్కారీశాఖ అధికారులు స్పందించాలని, చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు నిత్యం ఈ దారిగుండా ప్రయాణిస్తున్నారని బెల్టు దుకాణాలు అడ్డుగా ఉండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

ముర్రుపాలు ఆరోగ్య నిధి : సీడీపీవో

ఉట్నూర్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): ప్రసవించిన మహిళలకు అరగంట లోపే వచ్చే ముర్రుపాలు పిల్లలకు పట్టడం ద్వారా మొర్రుపాలు ఆరోగ్య నిధిగా దోహద పడతాయని ఉట్నూర్ ఐసీడీస్ సీడీపీఓ ఉమాదేవి అన్నారు. శనివారం మండలకేంద్రంలోని ఎమ్మార్వో కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలు, గ్రామ ఆరోగ్య పోషణ దినం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఉమాదేవి మాట్లాడుతూ గర్భిణీలు ప్రతి ఒక్కరు తమ తమ ఆరోగ్య సంరక్షణపై దృష్టి కేంద్రీకరించుకోవాలన్నారు. ఇందులో సూపర్‌వైజర్ మంజులత, హెల్త్ సూపర్‌వైజర్ జయశీల, ఏఎన్ఎం గోడౌస్‌బాయి, హెల్త్ అసిస్టెంట్ మారుతి, అంగన్‌వాడీ టీచర్లు ముక్తానంద, తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ప్రవేశాలు

ఉట్నూర్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని బేగంపేట, రామంతపూర్‌లలోని పబ్లిక్ స్కూల్స్‌లో ఒకటవ తరగతిలో ప్రవేశం కోసం అర్హులైన గిరిజనులు దరఖాస్తులు చేసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్తా, డీడీ జాదవ్ అంబాజీలు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదిలాబా ద్ జిల్లాలోని అర్హులైన గిరిజన బాలబాలికలకు మూడేసి సీట్ల వంతున జిల్లాకు ఆరు సీట్లు కేటాయించడం జరిగిందన్నారు. జూన్ 2018, మే 2019 మధ్యలో జన్మించిన వారు మాత్రమే దరఖాస్తులు చేసుకోవాలన్నారు. తల్లిదండ్రుల ఆదాయం గ్రామీణ ప్రాంతాలలో రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాలలో రూ.2లక్షల లోపు ఉండాలన్నారు. ఈ నెల 8లోగా గిరిజన సంక్షేమ శాఖ డీడీ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని, 12న ఐటీడీఏ కార్యాలయం ఆవరణలో లక్కీ డ్రా తీసి అర్హులు అయిన వారికి ప్రవేశాలు కల్పిస్తాం అన్నారు. గోండు, నాయక్‌పోడులకు మూడు సీట్లు, కోలాం, అంధ్, పర్ధన్‌లకు ఒకటి, లంబాడి,సుగాలిలకు ఒకటి ఇతర గిరిజనులకు ఒకటి వంతున సీట్లు కేటాయించడం జరుగుతుందన్నారు.

ఐకేపీ ఏపీఎంల బాధ్యతల స్వీకరణ

నార్నూర్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): ఐకేపీ నార్నూర్ మండల ఏపీఎంగా జాడి రాజారాం శనివారం బాధ్యతలు స్వీకరించినారు. ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసున రావాలని పేర్కొన్నారు. అధికారులు కాంబ్లే సంతోష్, శ్రీరామ, మహుర్కర్ రేవయ పాల్గొన్నారు.

అలాగే, గాదిగూడ మండల ఐకేపీ ఏపీఎంగా బాధ్యతలు స్వీకరించిన దుర్గం దేవానంద్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు గిరిజన విద్యార్థులు

ఉట్నూర్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలోని ఉట్నూర్, జాతర్లలోని ఆదర్శ జరిగిన పాఠశాలలకు చెంన 12 మంది గిరిజన విద్యార్థులు రాష్ట్ర స్థాయి సబ్‌జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్తా తెలిపారు. క్రీడాకారులు కార్తిక్, మనోజ్, ఎం.మనోజ్, ఎం.కార్తిక్, ఇంద్రబాన్, జాకేష్, అజయ్, యువరాజ్, నగేష్, తరుణ్, పవన్, శివచరణ్, విక్రమ్‌లు ఆదివారం, సోమవారం రెండు రోజుల పాటు హన్మకొండలో జరిగే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొంటారన్నారు.

మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలి

తలమడుగు, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): తలమడుగు ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ మెంబర్ శశికాంత్ కోరారు. శనివారం మండలంలోని ఝురి పూనగూడ ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలను జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ఐండ్ల శశికాంత్ సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడుతూ సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. సరైన సమయానికి పిల్లలకి మెనూ ప్రకారంగా భోజనం అందించాలని వార్డెన్‌కు సూచించారు. భోజన విషయంలో ఏదైనా సమస్యలు తలెత్తితే పిల్లల ఆరోగ్యానికి హానికరమని సూచించారు పిల్లల ఆరోగ్య విషయానికి వస్తే నాణ్యత గల ఆహారం అందించాలని సూచించారు.

తంబాకుతో ప్రాణాలకు ముప్పు : ఎంఈవో

ఉట్నూర్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): తంబాకు సేవనంతో ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని, విద్యార్థి దశ నుంచి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని మండల విద్యాధికారి పెల్లి ఆశన్న ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. శనివారం ఉట్నూర్ మండలంలోని లక్కారం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, పొగాకు నియంత్రణ విభాగం సైకలాజిస్టు శ్రీకాంత్ పిల్లలకు తంబాకు దాని ఉత్పత్తులకు సంబంధించిన వస్తువులు తినడం వలన కలిగే నష్టాలను వివరిస్తూ అవగాహన కల్పించారు. పొగాకు ఉత్పత్తులు తినడం వలన క్యాన్సర్ అనారోగ్య కారణాలు వస్తాయని అన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ రాపల్లి ఆశన్న మాట్లాడుతూ విద్యార్థులు సన్మార్గంలో నడిచి మంచి పౌరులుగా ఎదగాలని పిల్లలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఈవో ఆశన్న

బీసీ రిజర్వేషన్‌ల పేరుతో తప్పుదోవ

ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో బీసీలు తిరగబడుతున్నారని గమనించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్‌ల పేరుతో కొత్త నాటకానికి తెరలేపారని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ధ్వజమెత్తారు. శనివారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద చేపట్టిన ధర్నాలో ఆయన పాల్గొని ప్రభుత్వ విధానాలను తప్పుపట్టారు. ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్‌ను కట్టబెట్టడానికి బీసీ రిజర్వేషన్‌ల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు. ఎంబీసీ పేరుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీలను మోసగిస్తే.. ప్రస్తుతం కాంగ్రెస్ రిజర్వేషన్‌ల పేరుతో బీసీలను మరోమారు మోసగిస్తోందని అన్నారు.

మహాసభను విజయవంతం చేయాలి

ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): ఆగష్టు 7వ తేదీన గోవాలో జరగనున్న అఖిల భారత జాతీయ ఓబీసీ మహాసభను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చిక్కాల దత్తు పిలుపునిచ్చారు. పట్టణంలోని సంఘ భవనంలో శనివారం నేతలతో కలిసి మహాసభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిక్కాల దత్తు మాట్లాడుతూ.. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లను సాధించడమే లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. పోరాటాల ఫలితంగానే దేశవ్యాప్త కుల గణనను సాధించుకున్నామని, రాష్ట్ర ప్రభుత్వం జరిపిన కుల గణన బిల్లును కేంద్రం తొమ్మిదో షెడ్యూల్ లో పెట్టి పార్లమెంట్ లో ఆమోదించాలని అన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి కలాల శ్రీనివాస్, మేకల అశోక్, సామన్ పెళ్లి నర్సిములు, దాముక రవీందర్, వేణుగోపాల్, రాం కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు జనహిత పాదయాత్ర : ఆడె

నేరడిగొండ, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో ఈ నేడు నిర్వహించనున్న జనహిత పాదయాత్రను విజయవంతం చేయాలని బోథ్ నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జి ఆడే గజేందర్ శనివారం కోరారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాజకీయ వ్యవహారాల రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో గల పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

శ్మశాన వాటికకు ప్రహరీ నిర్మించాలి

నేరడిగొండ, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): శ్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మించాలని కోరుతూ శనివారం నేరడిగొండ మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నివాసంలో సిరికొండ మండల మాజీ సర్పంచ్ పెంటన్న మాజీ ఉపసర్పంచ్ చిన్న రాజన్నలు ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రజలకు ఎవరైనా మరణిస్తే అంత్యక్రియలు నిర్వహించడానికి ఇబ్బందిగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా శ్మశాన వాటిక మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

'ఉపాధి పనుల్లో అవినీతి అక్రమాలు'

జైనథ్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో జరిగిన ఉపాధి హామీ పథకం పనుల్లో అవినీతి అక్రమాలు జరిగాయని ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీ బృందం బీఆర్పీ రవికుమార్ తెలిపారు. శనివారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో పనుల గురించి తనిఖీ నిర్వహించడం జరిగింది. 2024లో చాలా మంది కూలీకు డబ్బులు రాలేదన్నారు. 2023లో పనులను 2024లో మాస్టర్‌రోల్లో ఎంబీ రికార్డు చూపించడం జరిగిందని రైతులు వాపోయారు. సంబంధిత ఎన్ఆర్ఈఎస్ జైనథ్ ఫీల్డ్ అసిస్టెంట్ విఠల్ నిర్వకంతో కూలీలకు అన్యాయం జరిగిందని గ్రామస్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సుభాషిని, టెక్నికల్ అసిస్టెంట్ రాజేందర్, గ్రామ కార్యదర్శి ముజీబ్, జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎ.అశోక్‌రెడ్డి, ఆలయక మిటీ చైర్మన్ రూకేష్‌రెడ్డి, తదితరులున్నారు.

నేరడిగొండ మండల కమిటీ ఎన్నిక

నేరడిగొండ, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): మండల రాజ్ గోండ్ సేవా సమితి కమిటీని జిల్లా అధ్యక్షుడు పంద్రం శంకర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాజ్ గోండ్ సేవా సమితి నేరేడిగొండ గౌరవ అధ్యక్షుడిగా ఆత్రం సోనేరావు అధ్యక్షుడిగా ఆత్రం నగేష్, ప్రధాన కార్యదర్శి జూగ్నక్ ప్రకాష్‌లను ఏకగ్రీవంగా సర్మేడి ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పంద్రం శంకర్ మాట్లాడారు. లఖంపూర్ రాయి సెంటర్ సర్మేడి ఆత్రం గంగారాం, రోల్ మామడ పటేల్ అర్క యాదవరావు, యపాల్‌గూడా పటేల్ మండడి భీంరావ్, బోథ్ మండల అధ్యక్షులు కనక అమృత్ రావ్, మాజీ ఎంపీటీసీ మండడి కృష్ణ, తదితరులున్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ

నేరడిగొండ, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని బోథ్ క్రాస్ రోడ్డు వద్ద శనివారం వాహనాలను ఎస్సై ఇమ్రాన్ ఖాన్ ముమ్మరంగా తనిఖీ చేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా నిర్మల్, ఆదిలాబాద్ నుంచి బోథ్ వెళ్లే మార్గంలో లారీలు, కార్లు, ద్విచక్ర వాహనాలు. ఆటోలను నిలిపి వాహనాల పరిశీలించారు. తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్లు దశరథ్. అశోక్. పీసీ మహిపాల్, ప్రకాష్‌లు ఉన్నారు.

విద్యుత్ సరఫరాకు ఆటంకం

బోథ్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి సాయంత్రం మూడు గంటల సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో విద్యుత్ సిబ్బంది పొరపాటును గుర్తించేందుకు గంటసేపు ఇబ్బందులకు గురయ్యారు. బోథ్‌లో సరఫరా అవుతున్న విద్యుత్ స్తంబంపై ఉన్న లైన్ పైన రెండు తొండలు ఎక్కడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడే మృతి చెందాయి. దీనిని గుర్తించేందుకు విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది, విద్యుత్ లైన్ వెంట తిరిగి విద్యుత్ సరఫరా అంతరాయాన్ని గుర్తించారు. వెంటనే విద్యుత్ తీగలపై ఉన్న రెండు తొండలను తొలగించడం జరిగింది. ఏదిఏమైనా చనిపోయిన తొండలు మాత్రం సిబ్బందిని ఇబ్బందికి గురిచేయగా.. వినియోగదారులకు ఆటంకం కలిగించాయి.

అడ్డగోలు.. దందా

(5వ పేజీ తరువాయి...)

జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుంది.ఇలా సిమెంట్‌పై కూడా రోజుకు రూ.4లక్షల 80వేల వరకు రాష్ట్ర ప్రభుత్వం ఆదాయాన్ని నష్టపోతుంది.

చెక్‌పోస్టుల్లో మాముళ్ల దందా

సరిహద్దు చెక్‌పోస్టుల్లో కొంత మంది అధికారులు మాముళ్ల దందాకు పాల్పడుతున్నారన్న ఫిర్యాదులు వస్తున్నాయి. జిల్లా సరిహద్దుల్లో బేల శంకర్ గూడ, తలమడుగు మండలం లక్ష్మీపూర్, బోథ్ మండలం గన్‌పూర్, జైనథ్ మండలం బోరజ్ వద్ద తనిఖీ కేంద్రాలు ఉన్న నామమాత్రంగానే అధికారులు తనిఖీలు చేయడంతో మహారాష్ట్ర వ్యాపారుల ఆగడాలకు అడ్డూఅదుపు లేకుండా పోతోంది. అక్కడి వ్యాపారులు నెలనెలా ఇస్తున్న మాముళ్లతోనే చెక్ పోస్టు అధికారులు సరిపెట్టుకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. సరిహద్దు చెక్‌పోస్టుల్లో సరైన నిఘాను సారించకపోవడంతో జిల్లాలో యథేచ్ఛగా అక్రమ దందాలు కొనసాగుతున్నాయి. ఎక్కువగా పటాన్‌బోరీ పట్టణ కేంద్రంగానే జిల్లాలోకి స్టీల్ సిమెంట్‌ను సరఫరా చేస్తూ జీరో దందాకు పాల్పడుతున్నారు.



పోలీసు స్టేషన్‌లో మహారాష్ట్ర నుంచి స్టీల్‌ను తరలించిన ట్రాక్టర్

రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): మహారాష్ట్ర లోని భోకర్‌కు చెందిన సాయినాథ్ సుంగర్వాడ్ ఆదిలాబాద్ నుంచి పర్లి వెళ్తున్న రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. రైల్వే హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. సాయినాథ్ కు గత రెండేళ్ల క్రితం మూర్ఛవ్యాధితో కింద పడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. అప్పటి నుంచి ఆయన మతిస్థిమితం కోల్పోయాడు. ఇదే క్రమంలో శనివారం తెల్లవారుజామున ఆదిలాబాద్ రైల్వే స్టేషన్ ప్లాట్ ఫామ్ నెంబర్ వన్ ముందు రైలు పట్టాలపై ఆదిలాబాద్ నుంచి పర్లి వెళ్తున్న రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు.

బోథ్ పోలీస్ స్టేషన్ మిస్సింగ్ కేసు

బోథ్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): బోథ్ పట్టణానికి చెందిన ఉసికెల దశరథ్ అనే వ్యక్తి జులై 31 నుంచి కనిపించకుండా పోయాడని ఆయన భార్య శైలజ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది. నిర్మల్‌కు వెళ్తున్నట్టు చెప్పి ఇంటి నుంచి తిరిగి రాకపోవడంతో ఆమె ఫిర్యాదులో పేర్కొంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీసాయి తెలిపారు.



దశరథ్(ఫైల్)

పోగొట్టుకున్న ఫోన్ అందజేత

ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ ఆర్డీఓ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మమత శుక్రవారం ఊరికి వెళ్లేందుకు బస్టాండ్‌కు చేరుకోగా.. బస్సు ఎక్కిన తర్వాత ఫోన్‌తో పాటు తన పర్సును మర్చిపోయింది. తర్వాత వెళ్లి చూసే సరికి అవి కనిపించకుండాపోయాయి. దీంతో ఆమె టూటౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు ఫోన్ ట్రేస్ చేసి పట్టుకున్నారు. శనివారం వాటిని తిరిగి ఆమెకు అందజేశారు. టూటౌన్ ఎస్సై విష్ణువర్ధన్, పోలీసు సిబ్బంది ప్రవీణ్, సుధాకర్, నరేందర్‌ఉన్నారు.

బాధిత కుటుంబానికి సోయం పరామర్శ

ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు సోదరుడు రాథోడ్ నర్సింగ్ నాయ ఎక్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. కాగా, బాధిత కుటుంబ సభ్యులను మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపురావు శనివారం పరామర్శించా రు. పట్టణంలోని రాథోడ్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని ప్రగాఢ సానుభుతి వ్యక్తం చేశారు. నర్సింగ్ నాయక్ చిత్రపటం వద్ద నివాళి అర్పించారు.



వాహనాలు తనిఖీ చేస్తున్న దృశ్యం

ముథోల్‌లో వాహనాల తనిఖీ

ముథోల్, ఆగస్టు2 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కంటి దవాఖాన సమీపంలో శనివారం సాయంత్రం ముథోల్ ఏఎస్సై యశ్వంత్‌రావు ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలను తనిఖీ చేవారు. ప్రతీ వాహనదారుడు వాహన పత్రాలు, లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపొద్దని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని పేర్కొన్నారు. పలు వాహనాలకు ఫైన్ వేశారు. తనిఖీలో పోలీస్ సిబ్బంది రాజేందర్, రోహన్ గౌడ్, శివ, తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

ఆదిలాబాద్‌టౌన్, ఆగస్టు2 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ పట్టణంలోని కంది శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. సుదర్శన్‌రెడ్డి కటౌట్ పక్కన ఆయన 77వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో హాజరైన నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకొని శుభాకంక్షలు తెలిపారు. వైఎస్ హయాంలో చేపట్టిన జలయజ్ఞం పథకం సమయంలో భారీ నీటిపారుదల శాఖా మంత్రిగా ఆదిలాబాద్ జిల్లాకు ప్రాజేక్టులు తెచ్చి ఇక్కడి రైతాంగానికి ఎంతో మేలు చేసారని కాంగ్రెస్ నాయకులు గిమ్మ సంతోష్ కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు లోక ప్రవీణ్ రెడ్డి, రావుల సోమన్న, దొగ్గలి రాజేశ్వర్ పాల్గొన్నారు.

సద్గురువులు చూపిన సన్మార్గంలో నడుచుకోవాలి



కజ్జర్లలో అఖండ జ్యోతి కార్యక్రమంలో పూజలు నిర్వహిస్తున్న ముడుపు మౌనిష్‌రెడ్డి

తలమడుగు, ఆగస్టు2 (ఆంధ్రజ్యోతి): సద్గురువులు చూపిన సన్మార్గంలో ప్రతీఒక్కరు నడుచుకోవాలని సామాజిక కార్యకర్త ముడుపు మౌనిష్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కజర్ల గ్రామంలో కొనసాగుతున్న శబరిమాత అఖండ జ్యోతి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మౌనిష్ రెడ్డి మాట్లాడుతూ శ్రావణమాసంలో నెల రోజులపాటు గ్రామాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపటం ఎంతో అభినందనీయం అన్నారు. ముఖ్యంగా మహిళలు నెలరోజులపాటు శబరిమాత దీక్షలో ఉండడం ఎంతో ఆనందదాయకమన్నారు. అనంతరం పల్లి బి గ్రామానికి చెందిన శబరిమాత భక్తులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో శబరిమాత భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



అఖండ జ్యోతి కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

ర్యాగింగ్, డ్రగ్స్ నేరం

- వాటి జోలికి వెళ్లి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు
- ఆర్జీయూకేటీ అవగాహన సదస్సులో జిల్లా ప్రధాన న్యాయాధికారి వాణి



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న జిల్లా ప్రధాన న్యాయాధికారి వాణి



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయాధికారి



మాట్లాడుతున్న న్యాయాధికారి రాధిక

బాసర, ఆగస్టు2 (ఆంధ్రజ్యోతి): ర్యాగింగ్ చేయడం, డ్రగ్స్ తీసుకోవడం రెండూ చట్టరీత్యా నేరమని, వాటి జోలికి వెళ్లి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని జిల్లా ప్రధాన న్యాయాధికారి వాణి అన్నారు. శనివారం బాసర ఆర్జీయూకేటీ యూనివర్సిటీలో విద్యార్థులకు ర్యాగింగ్ నివారణ, మాదకద్రవ్యాల విపత్తు నివారణపై జరిగినఅవగాహన కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి వాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ర్యాగింగ్ అంటే ఏమిటీ దాని ప్రభావాలు ఏలా ఉంటాయి అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ర్యాగింగ్, డ్రగ్స్ వల్ల జరిగే దుష్పరిణామాలు, ప్రభావాలను విశ్లేషించారు. ఈ రెండు చట్టవ్యతిరేక చర్యలకు కఠినశిక్షలు విధించబడతాయని స్పష్టం చేశారు. సివిల్ కోర్టు న్యాయాధికారి రాధిక మాట్లాడుతూ న్యాయ సేవా సంస్థ సేవలు గురించి వివరించారు. ర్యాగింగ్ చిన్న ఘటన నుంచి పెద్ద ప్రమాదంగా మారే అవకాశముందని అన్నారు. ర్యాగింగ్‌కి సంబంధించి ఫిర్యాదులుంటూ తప్పనిసరిగా కమిటీకి, ఉన్నత అధికారులకు ఇవ్వాలని సూచించారు. ర్యాగింగ్, డ్రగ్స్ నివారణపై విద్యార్థులకు అవగాహన కోసం వీడియోలు, డాక్యుమెంట్లను చూపించారు. కార్యక్రమం చివరిలో ఓపెన్ ఫోరం నిర్వహించారు. విద్యార్థులు తమ సందేహాలను వ్యక్తీకరించారు. అనంతరం న్యాయాధికారులు బాలికల వసతి గృహాన్ని సందర్శించి వసతులను పరిశీలించారు.విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో భైంసా కోర్టు న్యాయాధికారి దేవేంద్రబాబు, వైస్‌చాన్సలర్ ప్రొ.గోవర్ధన్, ఓఎస్‌డీ మురళీధర్షన్, భైంసా ఏఎస్పీ అవినాష్, నిర్మల్ కోర్టు సూపరింటెండెంట్ పురుషోత్తంరావు, ముథోల్ సీఐ మల్లేష్, బాసర ఎస్సై శ్రీనివాస్ పాల్గొన్నారు.

పీఎఫ్ పెన్షన్‌ను పెంచాలి

భైంసా, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): పింఛనుదారుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ప్రావిడెంట్ ఫండ్ పెన్షన్‌లో పెంపుదల చేపట్టాలని పింఛన్‌దారుల సంఘం భైంసా డివిజన్ అధ్యక్షులు జాదవ్ పుండలీక్‌రావ్ పాటిల్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం పింఛనుదారులు పొందుతున్న కనీస పింఛను రూ. వెయ్యి నుంచి రూ.7,500 లకు పెంచాలని కోరారు. ప్రస్తుతం పొందుతున్న వేయి రూపాయలతో పింఛనుదారుల కనీస అవసరాలు సైతం తీరడం లేదని తెలిపారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర సరుకులతో పింఛనుదారుల జీవన పరిస్థితులు అగమ్యగోచరంగా మారిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది పింఛనుదారుల కుటుంబాలు అర్థాకలితో జీవితాలు నెట్టుకు రావాల్సిన దుస్థితి నెలకొందని పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వం మానవతా దృక్పథంలో పింఛనుదారుల జీవన పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని కనీస పింఛన్‌ను రూ.7,500 పెంచాలని కోరారు.



కుంటాలలో ఎరువుల దుకాణం తనిఖీ చేస్తున్న తహసీల్దార్ కమల్ సింగ్

యూరియా కృత్రిమ కొరత సృష్టించవద్దు

కుంటాల, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): రైతులకు సంబంధించి యూరియాతోపాటు ఇతర ఎరువుల కృత్రిమ కొరత సృష్టించవద్దని తహసీల్దార్ కమల్‌సింగ్ అన్నారు. ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియాతోపాటు అన్ని ఎరువులను సరఫరా చేస్తుందని, ఎరువుల దుకాణం డీలర్లు కృత్రిమ కొరతసృష్టిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. శనివారం మండల కేంద్రం కుంటాలతోపాటు పలు గ్రామాల్లో ఎరువుల దుకాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల విషయంలో తొందరపడద్దన్నారు. యూరియా రైతులకు అవసరం మేర ప్రభుత్వం సరఫరా చేస్తుందని చెప్పారు. ఈయనవెంట ఆర్ఐ తదితరులున్నారు.

జనహితను జయప్రదం చేయాలి

- ముథోల్ కాంగ్రెస్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే నారాయణరావ్ పాటిల్

భైంసా, ఆగస్టు2 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఆది, సోమవారాల్లో ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జీ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్ చేపట్టే జనహిత పాదయాత్రకు నియోజకవర్గ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ముథోల్ కాంగ్రెస్ ఇన్‌చార్జీ, మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావ్ పాటిల్ పిలుపునిచ్చారు. శనివారం భైంసాలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని పార్టీ ప్రతినిధులతో జనహిత సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఖానాపూర్ నియోజకవర్గ కేంద్రంలో రెండు రోజులు జనహిత పాదయాత్రలో భాగంగా పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరుగనున్నాయని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలు, ఫలితాలు తదితర అంశాలను పార్టీ పెద్దలు పరిశీలించనున్నారని వివరించారు. నియోజక వర్గ పరిధిలోని అన్ని ప్రాంతాల నుంచి కాంగ్రెస్ కార్యవర్గాల ప్రతినిధులు, అనుబంధ సంస్థల సభ్యులు, ఆత్మ, మార్కెట్ కమిటీలు, మాజీ ప్రజా ప్రతినిధులు, పీఏసీస్ చైర్మెన్లు, డైరెక్టర్లు విధిగా తరలి రావాలన్నారు. ఇందులో భైంసా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ చంద్రే, ఆత్మ కమిటీ చైర్మెన్ సిద్దంవార్ వివేక్, ముథోల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గంగారెడ్డిలతో పాటు నియోజక వర్గ పరిధిలోని ఆయా మండలాల పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.



సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావ్ పాటిల్



మంత్రి పొంగులేటితో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి

భైంసా, ఆగస్టు2 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ పథకం ఇళ్ల నిర్మాణ ప్రక్రియకు సంబంధించి లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ముథోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి విజ్ఞప్తిచేశారు. శనివారం హైదరాబాద్‌లోని మినిస్టర్స్‌లోని క్వార్టర్స్‌లో ఆదిలాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ కంది శ్రీనివాస్‌రెడ్డితో కలిసి మంత్రి పొంగులేటిని మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి కలిసి పలు సమస్యలను వివరించారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌లలో ఖాతాలు కలిగిన లబ్ధిదారులకు ప్రభుత్వం విడుదల చేసిన బిల్లులు జమ కావడంలో సాంకేతిక సమస్యలు ఏర్పడుతున్నాయని తెలిపారు. ఇదే క్రమంలో పురుషుల పేరిట లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తవ్వగా తాజాగా మహిళల పేరిట మార్చాలనే నిబంధనలతో సమస్యలు తలెత్తుతున్నాయని వివరించారు. పేద ప్రజలు అధికంగానున్న ముథోల్ నియోజకవర్గ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులు అదనంగా చేపట్టాలని విజ్ఞప్తిచేశారు. స్పందించిన మంత్రి సమస్యలను పరిష్కరించేందుకు, అదనపు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటానని వెల్లడించారు.

మహాదేవుని ఆలయంలో ప్రత్యేక పూజలు

తానూరు, ఆగస్టు2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బోరిగాం సమీపంలో బాలాజీగుట్ట మహాదేవుని ఆలయంలో శ్రావణమాసం పురస్కరించుకొని రెండో శనివారం రోజున ఆలయకమిటీ చైర్మన్ చంద్రకాంత్, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి అన్నదానం చేశారు. కార్యక్రమంలో ముథోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ, మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావు పటేల్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మహాదేవుని ఆలయానికి రోడ్డు నిర్మాణం కోసం రూ.60లక్షల నిధులు మంజూరు చేసి పనులు పూర్తిచేశామన్నారు. అన్నదాన, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అవసరాల మేరకు రూ.10లక్షలు, షెడ్డు నిర్మాణానికి రూ.3 లక్షలతో మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు కోసం కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో భైంసా ఆత్మచైర్మన్‌లు, మండలంలోని మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బోసి శివాలయంలో అన్నదానం

మండలంలోని బోసి గ్రామంలో మహాదేవుని ఆలయంలో శ్రామనమాసం పురస్కరించుకొని రెండో వారం శనివారం రాచేవాడ్ గంగాప్రసాద్ ఉపాధ్యాయుని ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా స్వామివారికి పూలహారాలతో అందంగా అలంకరించి పంచామృతిభిషేకం చేసి మహ హారతి చేశారు. అనంతరం పెద్దఎత్తున మహాఅన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామస్థులు ఆయా గ్రామాల భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.



ఆలయంలో శివనామస్మరణ చేస్తున్న మహిళలు


40 సంవత్సరాల క్రితం వెల్డింగ్ పనులు చేస్తున్న మిత్రులు


60 ఏళ్ల స్నేహం రాజేశ్వర రావు, ఫర్వేజ్‌ఖాన్

స్నేహితుల దినోత్సవం

▸▸ కుల మతాలకు అతీతం.. వీరి చిరకాల స్నేహం

ఆదిలాబాద్ పట్టణానికి చెందిన ఇద్దరు మిత్రులుగా మారిన తర్వాత వారికి కు లమతాలు అడ్డం రాలేదు. అరవై ఏళ్లుగా స్నేహాన్ని కొనసాగిస్తూ ఒ కరికొకరు కష్ట సుఖాల్లో తోడుగా నిలుస్తూ ఆదర్శంగా నిలుస్తునా రు. పట్టణానికి చెందిన భాను రాజేశ్వర్ రావు, పర్వేజ్ ఖాన్‌లకు 60 ఏళ్ల నుంచి దోస్తీ కొనసాగుతుంది. వీరి తండ్రులు సైతం స్నేహితులు కావడంతో చిన్న నాటి నుంచే వీరికి స్నేహం కుదిరింది. ఇంట్లో ఏ పండగలు ఉన్నా ఇరు కుటుంబాలు సంతోషంగా జరుపుకుంటారు. ఇరువురు కలిసి స్థానిక గాంధీ చౌక్‌లో ఓ ఎలక్ట్రానిక్స్ దుకాణం ప్రారంభించి విజయవంతంగా కొనసాగించారు. అయితే భాను రాజేశ్వర్ రావు కుమారుడు ప్రభుత్వ ఉద్యోగంలో స్థిర పడడంతో ఆయన పర్వేజ్ ఖాన్ కుమారుడికే పూర్తి బాధ్యతలు అప్పగించారు. చిన్నపాటి గొడవలకే స్నేహితులు దూరమయ్యే ప్రస్తుత సమాజంలో వీరిరువురు ఆదర్శంగా నిలుస్తారనడంలో సందేహం లేదు.

● ఆంధ్రజ్యోతి, స్టాఫ్ ఫొటోగ్రాఫర్, ఆదిలాబాద్

పలు పాఠశాలల్లో ఫ్రెండ్‌షిప్ డే వేడుకలు


వేదం పాఠశాలలో ఫ్రెండ్‌షిప్ డేలో పాల్గొన్న విద్యార్థులు

బోథ్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వేదం నాగభూషణం పాఠశాలలో శ నివారం విద్యార్థులు ఫ్రెండ్‌షిప్ డే వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆ యా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు పి.సంతోష్ కిషోర్ కుమార్‌లు స్నేహం విలువను విద్యార్థులకు వివరించారు. ఆపదలో అండగా ఉండేది స్నే హితుటేనని, స్నేహితుడే అన్నింటికి ముందుండి సహకరిస్తారని మంచి స్నేహితుడు ఉంటే మంచి మార్గంలో పయనించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


వివేకానంద పాఠశాలలో ఫ్రెండ్‌షిప్ డే వేడుకలు జరుపుకుంటున్న విద్యార్థులు

సోనాలలో..

సోనాల మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాలలో శనివారం విద్యార్థులు ఫ్రెండ్‌షిప్ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఫ్రెండ్‌షిప్ బ్యాండ్లను వేసుకోవడం జరిగింది. స్నేహం విలువల ను పాఠశాల ఉపాధ్యాయులు శుద్దోదన్ విద్యార్థులకు వివరించారు.


పొచ్చెర జలపాతం


పొచ్చెర జలపాతం వద్ద పర్యాటకుల తాకిడి


పచ్చదనంతో కనిపిస్తున్న కోసాయి

సండే స్పెషల్ SUNDAY SPECIAL

ఎన్నెన్నో అందాలు

▸▸ ప్రకృతి అందాలు ఆదిలాబాద్ జిల్లా సొంతం

▸▸ వానాకాలం సీజన్‌లో జిల్లాకు పెరుగుతున్న పర్యాటకుల తాకిడి


పరవళ్లు తొక్కుతున్న కుంటాల జలపాతం

ఆదిలాబాద్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి): జిల్లాకు సహజ సిద్ధమైన సరిహద్దులుగా నిలుస్తున్న సహ్యాద్రి పర్వత క నుమలు, పెన్‌గంగా నది పర్యాటకులను కట్టిపడేస్తాయి. ప్రాచీన శిల్పకళలకు సజీవ సాక్షంగా నిలుస్తున్న జైనథ్ లక్ష్మీనారాయణస్వామి ఆలయం, అడవి బిడ్డల ఆరాధ్య దైవం నాగోబా, హక్కుల కోసం పోరాడి నేలకొరిగిన అ మరవీరుల జ్ఞాపకార్థం నిర్మించిన ఇంద్రవెల్లి అమరవీరుల స్థూపం అబ్బుర పరుస్తాయి. అమాయకత్వంగా చూసే అడవి బిడ్డల ఆప్యాయత, అనురాగాలు ఆదిలాబాద్ జిల్లా సొంతం. మరో కశ్మీర్‌ను తలపించే కోసాయి అందాలు ఎత్తైన కొండల నడుమ నల్లని తీగల వెళ్లే 44వ జాతీయ రహదారి చూపరులను ఎంతగానో ఆకట్టుకుంటాయి. ఇలా ప్రతి ప్రకృతి దృశ్యం జిల్లాలోనే తల దాచుకున్నట్లు కనిపిస్తాయి. యేడాదిలో సుమారుగా 8 నెలల పాటు పర్యాటకులతో సందడిగా కనిపించే జిల్లా పర్యాటక ప్రాంతాలకు వర్షపు చినుకుల పలుకరింపుతో గత రెండు నెలలుగా పర్యాటకుల తాకిడి పెరుగుతుంది. జిల్లాలోని పర్యాటక ప్రదేశాల వద్ద మరిన్ని సౌకర్యాలు, వసతులను కల్పిస్తే దేశ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించే అవకాశం ఉంటుంది. జిల్లా టూరిజంపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం..

జలపాతాల సోయగాలు


రాష్ట్రంలోనే అతిపెద్ద జలపాతంగా పేరొందిన ఎత్తైన కొండల నడుమ ప్రవహించే కుంటాల జలపాతం పరవళ్లు పర్యాటకులను ఎం త గానో కనువిందు చేస్తున్నాయి. తెలంగాణ పర్యాటకానికే తలమానికంగా నిలుస్తున్న కుంటాల జలపాతం సోయగాలను చూసేందుకు రాష్ట్రం నలుమూలలతో పాటు, పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటకల నుంచి కూడా ఎందరో మంది ప్రకృతి ప్రేమికులు వస్తున్నారు. అలాగే బోథ్ మండలం పొచ్చెర గ్రామానికి కిలో మీటర్ దూరంలో ఉన్న పొచ్చెర జలపాతం అందాలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఎత్తైన బండ రాళ్లపై నుంచి లోతైన లోయలో పడే నీటి అందాలు పర్యాటకులను మంత్రముగ్ధులను చేస్తాయి. ఇచ్చోడ మండలంలోని ఎత్తైన కొండల నడుమ జాలువారే గాయత్రి, కొకస్మన్నూర్ జలపాతాలు పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తున్నాయి. వీటితో పాటు ఆదిలాబాద్ మండలంలోని ఖండాల, బజార్‌హత్నూర్ మండలంలోని కనకాయి, నేరడిగొండ మండలంలోని కోర్టికల్ జలపాతాలు వరదనీటితో పరవళ్లు పెడుతున్నాయి.

కోసాయి అందాల కనువిందు..



ఎక్కడో ఉన్న ఊటీ.. కొడై కెనాల్.. డార్జిలింగ్.. కాశ్మీర్ లాంటి ప్రదేశాలను సందర్శించేందుకు తాపత్రాయ పడే పర్యాటక ప్రేమికులకు జిల్లాలోని తలమడుగు మండలంలో కోసాయి అటవీ ప్రాంతం ప్రకృతి అందాలతో ఆకట్టుకుంటుంది. కొసాయి- అంబారి గ్రామాలను ఆనుకుని ఉన్న గండి ప్రదేశం ప్రకృతి ఆరాధకులను విశేషంగా ఆకర్షిస్తోంది. ఈ ప్రదేశాన్ని చూసే వారెవరైనా తన్మయత్వానికి లోనై తాము మరో కాశ్మీర్‌లోనో లేక ఊటిలోనో ఉన్నామన్న భావనకు లోను కాక తప్పదు మరి. కొసాయి రైల్వే లైన్‌కు ఆనుకుని కొసాయి-గండి మధ్య ఉన్న పచ్చని కొండలు, దట్టమైన అడవులు, జంతువులు, పక్షుల కిలకిల రాగాలు ప్రకృతి ప్రేమికులను మైమరిపిస్తాయి. ఇలాంటి అద్భుతమైన ప్రదేశాన్ని ఒక్కసారి చూస్తే మళ్ళీ మళ్ళీ చూడాలనిపిస్తుంది.

ప్రాచీన కళకు సజీవ సాక్ష్యం..


జైనథ్ లక్ష్మినారాయణ స్వామి ఆలయం

చారిత్రాత్మక కట్టడాలకు, ప్రాచీన శిల్పకళకు జిల్లాలోని జైనథ్ మండల కేంద్రంలో శ్రీలక్ష్మీనారాయణ ఆలయం సజీవ సాక్ష్యంగా నిలుస్తుంది. శాత వాహనుల కాలంలో నిర్మాణమైన ఈ దేవాలయం భారతదేశ సంస్కృతి, కళలకు కళ్లకు కట్టిన ట్లు ఉంటుంది. ఇక్కడి శిల్ప కళానైపుణ్యం చూపరులను మంత్రముగ్ధుల్ని చేస్తుందనడంలో సందేహం లేదు. గర్భ గుడిలో శ్రీ లక్ష్మీనారాయణ స్వామి విగ్రహం పాదాలపై మార్చి, ఏప్రిల్, సెప్టెంబర్, అక్టోబర్ మాసాలలో సూర్య కిరణాలు నేరుగాపడే విధంగా విగ్రహం ప్రతిష్ఠించడం ఇక్కడ మరో విశేషం. అలాగే ఇచ్చోడ మండలంలో అతి ప్రాచీనమైన సిరిచెల్మ మల్లన్న ఆలయంను సందర్శించవచ్చు. బేల మండలంలోని భైరందేవ్ ఆలయం అతిప్రాచీన చరిత్రకు సజీ వ సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి.

ఆదివాసీల ఆరాధ్య దైవం నాగోబా..


ఇంద్రవెల్లి అమరవీరుల స్థూపం

ఆదివాసీ బిడ్డల ఆరాధ్య దైవంగా కొలిచే నాగోబా ఆలయం ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్ గ్రామంలో ఉంది. ఇక్కడ ప్రతి యేడు నిర్వహించే జాతర గిరిజనుల సంస్కృతి సాంప్రదాయలకు అద్దం పడుతుంది.ఈ జాతరకు ఉమ్మడి జిల్లాతో పాటు మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్, చత్తీస్‌ఘడ్, జార్ఖండ్ రాష్ట్రాల నుంచి వివిధ గిరిజన తెగలకు చెందిన వారం తా తరలివస్తారు.అలాగే గిరిజన హక్కుల కోసం పోరాడి నేలకొరిగిన అమరవీరుల జ్ఞాపకార్థం నిర్మించిన ఇంద్రవెల్లి అమరవీరుల స్థూపాన్ని నిత్యం ఎందరో మంది పర్యాటకులు సందర్శిస్తారు. ఉట్నూర్ గోండురాజుల ఖిల్లా ప్రాచీన చరిత్రకు ఇంకా సజీవ సాక్ష్యంగానే నిలుస్తుంది.

మరెన్నో ప్రకృతి అందాలకు నెలవు..

పర్యాటకులను తమ సహజ సిద్ధమైన అందాలతో మంత్ర ముగ్ధలను చేసే ఆదిలాబాద్ జిల్లా మరెన్నో ప్రకృతి అందాలకు నెలవుగా నిలుస్తుంది. కవ్వాల్ అభయారణ్యం అడవుల్లో ఎటుచూసినా అందమైన దృశ్యాలే కనిపిస్తాయి. నిర్మల్ జిల్లాను దాటి ఆదిలాబాద్ జిల్లా సరిహద్దుల్లోకి ప్రవేశించే సమయంలో చూపరులను ఆకట్టుకునే 7 మలుపుల మహబూబ్‌ఘాట్ అందాలను చూడవచ్చు. అలాగే జిల్లా మీదుగా వెళ్లే 44వ జాతీయ రహదారి మలుపులు అందమైన పూలమొక్కలు ప్రయాణికులను ఎంతగానో ఆకర్షిస్తాయి.


పూజా సామగ్రి కొనుగోలు చేస్తున్న భక్తులు


అర్చకుల ఆశీర్వాదం తీసుకుంటున్న భక్తులు

భక్తులకు అభయం..

కాల్వ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం

▸▸ భారీగా తరలివచ్చిన భక్తులు

దిలావర్‌పూర్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాల్వ అడవుల్లో కొలువైన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం శనివారం భారీగా తరలివచ్చిన భక్తులతో కిటకిటలాడింది. నమ్మి కొలిచిన భక్తులకు అభయ హస్తం అందించే కాల్వ లక్ష్మీ నరసింహ స్వామి వేలాది మంది భక్తులకు ఇంటి ఇలవేల్పుగా పూజలందుకుంటున్నాడు. శ్రావణ మాసం రెండో శనివారం కావడంతో మొక్కులు చెల్లించుకునేందుకు భక్తులు బారులు తీరారు. కొంత మంది భక్తులు స్వామివారి కోనేరులో పవిత్ర స్నానాలు చేసి ప్రదక్షిణలు చేశారు. అడవుల్లో చెట్టు చెట్టు కింద భక్తుల సందడే కనిపించింది. కుటుంబ సమేతంగా వచ్చిన భక్తులు చెట్ల కింద వంటలు చేసుకుని, స్వామివారికి పప్పు బెల్లం నైవేద్యంగా సమర్పించి భోజనాలు చేశారు. మధ్యాహ్న హారతికి సుమారు రెండు వేల మంది భక్తులు హాజరయ్యారు. సింహవాహిని చుట్టూ ప్రదక్షిణలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం ఏర్పడకుండా దేవస్థానం చైర్మన్ అంగూరి మహేందర్ ఆధ్వర్యంలో పాలకవర్గం సభ్యులు, దేవస్థానం జూనియర్ అసిస్టెంట్ మనోహర్ ఏర్పాట్లు చేశారు. కాగా కాల్వ గ్రామానికి చెందిన ఆరేటి రాజు దంపతులు తమ కూతురు పుట్టిన రోజును పురస్కరించుకుని భక్తులందరికీ అన్నప్రసాద వితరణ చేశారు.

విద్యార్థి ఎన్నికల్లో జోష్

▸▸ పాఠశాలలో ఎన్నికల కోలహాలం

▸▸ రాజకీయ ఎన్నికలను పోలిన విద్యార్థి ఎన్నికలు

▸▸ ఓటు హక్కు ప్రాధాన్యతను తెలిపిన ఉపాధ్యాయులు

▸▸ నాయకుడి లక్షణాలను గుర్తించి ఓటేసిన విద్యార్థులు


పోలింగ్ కేంద్రంలో ఎస్సై పురుషోత్తం ఓటువేసే ముందు చేతి వేలికి సిరా చుక్క వేస్తున్న ఎన్నికల సిబ్బంది

ఇచ్చోడ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని విద్యాలయ పాఠశాల, గోల్డెన్ లీఫ్ పాఠశాలలో పార్లమెంట్ ఎన్నికల సందడి నెలకొంది. విద్యార్థులు తమ ప్రతినిధులను ఎన్నుకునే ప్రక్రియ అద్యంతం ఉత్కంఠ చోటు చేసుకునేలా చేసింది. ఒకటో తరగతి నుంచి పదోతరగతి విద్యార్థులకు ఎన్నికలు నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ మార లయశ్యాంరెడ్డి, రాఠోడ్ మౌనికఅనిల్ పర్యవేక్షణలో ఉపాధ్యాయుల దిశానిర్దేశంతో కౌన్సిల్ ఎన్నికలు ప్రశాంతంగా సాగాయి. విద్యాలయ పాఠశాలలో కొనసాగిన ఎన్నికల్లో ఇచ్చోడ ఎస్సై పురుషోత్తం ఎన్నికల తీరును పరిశీలించి విద్యార్థులను అభినందించారు. బ్యాలెట్ పేపర్లు అచ్చం సాధారణ ఎన్నికలను తలపించాయి. వి ద్యార్థులు సైతం ఉత్సాహంతో ఓటింగ్ కోసం బారులు దీరిన వైనం ఆకట్టుకుంది. అవగాహన కలిగేలా పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు రాజకీయ ఎన్నికల మాదిరిగా పాఠశాల బృంద సభ్యులు ఏర్పాటుచేశారు. దీంతో శనివారం పాఠశాలలో ఎన్నికల కోలాహలం కనిపించింది. పాఠశాలలో కెప్టెన్, వైస్ కెప్టెన్, లిటరరీ, కల్చరర్, స్పోర్ట్స్ తదితర విభాగాల్లో ఎన్నికల పోటీ చేపట్టారు.



పాఠశాలలో ఓటేసేందుకు నిల్చున్న విద్యార్థులు




కుంటాల మండలం అంబకంటి గ్రామంలో స్లాబ్ లెవల్ దశకు చేరుకున్న ఇందిరమ్మ ఇళ్లు

ప్రతికూల పరిస్థితుల్లో..

నత్తనడకన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు

▸▸ పెరిగిన నిర్మాణ సామగ్రి ధరలు

▸▸ ముమ్మరమైన వ్యవసాయ పనులు

▸▸ అర్థిక పరమైన సమస్యలు

▸▸ జిల్లాకు 8,286 ఇళ్లు మంజూరు

▸▸ మార్కవుట్ దశలోనే అర్ధశాతానికి పైగా ఇళ్ల నిర్మాణాలు

భైంసా, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి): నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం జిల్లాలో ఒడిదొడుకులను ఎదుర్కొంటోంది. ప్రతికూల పరిస్థితులు నెలకొని ఉండటంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు నత్తనడకన కొనసాగుతున్నాయి. పథకం నిర్వాహణాధికారులు లక్ష్యం మేర ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయించేందుకు అష్టకష్టాలు పడుతున్నారు. క్షేత్ర స్థాయిలో అనుకూలమైన పరిస్థితులు లేకపోవడంతో వారి ప్రయత్నాలన్నీ విఫలమవుతున్నాయి. అధికారులు అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నప్పటికి లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు చేపట్టే విషయంలో మీనమేషాలు లెక్కిస్తుండటంతో పరిస్థితి ఇబ్బందికరంగా మారుతోంది. ప్రతికూల పరిస్థితులను అధిగమించిన తరువాతే ఇళ్ల నిర్మాణాలు చేపడుతామని అధికశాతం మంది లబ్ధిదారులు పెర్కొంటున్నారు.

● ప్రతికూలతలతో నిర్మాణపు పనులకు విఘాతం

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రక్రియకు జిల్లా వ్యాప్తంగా ప్రతికూల పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ప్రధానంగా నిర్మాణ సామగ్రి పెరుగుదల నిర్మాణాలకు విఘాతంగా పరిణమించింది. పెరిగిన స్టీల్, సిమెంట్, ఇసుక ధరల కారణంగా ఇళ్ల నిర్మాణానికి చాలా మంది లబ్ధిదారులు ముందుకు రావడం లేదు.ఇక వ్యవసాయ సాగు పనులు ముమ్మరమైన నేపథ్యంలో ఇళ్ల నిర్మాణాలు వేగం పుంజుకోవడం లేదు. లబ్ధిదారుల్లో అధికమంది వ్యవసాయదారులతో పాటు అనుబంధ రంగాలకు చెందిన కూలీలు ఉన్నారు. ఈ క్రమంలో వారంతా వ్యవసాయ పనులకు, కూలీలకు వెలుతుండటంతో ఇళ్ల నిర్మాణాల పట్ల అంతగా అసక్తి కనబరచడం లేదు. దీనికి తోడు అంతటా అర్థిక పరమైన సమస్యలు నెలకొని ఉండటం నిర్మాణపు పనులు మందగించడానికి మరో ప్రధాన కారణంగా ఉంది.వానకాలపు సీజన్ ముగిసిన తదుపరి అధికశాతం మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు చేపట్టే దిశగా వ్యవహరిస్తున్నారు. ఈ సమయంలో వ్యవసాయ దిగుబడులకు సంబంధించిన విక్రయించిన డబ్బులు రావడంతో పాటు సాగు పనులు అంతంత మాత్రంగాను ఉండే పరిస్థితులు నెలకొన్న ఉన్న నేపథ్యంలో అదే సమయంలో నిర్మాణాలు జోరందుకోనున్నాయి.

● జిల్లాకు తొలి విడతలో

8,286 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

జిల్లాలో మూడు నియోజక వర్గాల పరిధిలో తొలి విడత కింద 8,286 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి. ఇందులో ముథోల్ నియోజక వర్గానికి అత్యధికంగా 3,517 ఇళ్లు , తరువాత నిర్మల్ నియోజక వర్గానికి 3,264, ఇక ఖానాపూర్ నియోజక వర్గానికి 1,505 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి. ఇందులో ఇప్పటి వరకు 4,895 ఇళ్లకు సంబంధించి మార్కవుట్ పనులు పూర్తయ్యాయి. 1,534 ఇళ్ల నిర్మాణాలు వివిధ దశకు చేరుకున్నాయి. మిగతా వాటిలో 1,276 మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాల పట్ల అనాసక్తిని తెలిపారు. ఇక 1,233 మంది లబ్ధిదారులు రెండు నుంచి మూడు నెలల తదుపరే ఇళ్ల నిర్మాణలు ప్రారంభిస్తామని అధికారులకు తేల్చిచెప్పారు. మరో 448 మంది లబ్ధిదారులను అధికారులు అనర్హులుగా గుర్తించారు.

● అంతంత మాత్రంగానే అధికారులు, సిబ్బంది

జిల్లా హౌసింగ్ శాఖలో అధికారులు, సిబ్బంది సరిపోయేంతగా లేకపోవడం కూడా ఒక సమస్యగా మారింది. జిల్లాలోని 18 మండలాలకు గాను 12 మంది అసిస్టెంట్ ఇంజనీర్లు ఉన్నారు. ఇందులో ముగ్గురు రెగ్యుల్ ఏఈలు ఉండగా మిగతా 9 మంది ఏఈలు అవుట్ సోర్సింగ్ ప్రతిపాదికన నియమింపబడ్డారు. జిల్లాలోని కొంత మంది అసిస్టెంట్ ఇంజనీర్లు రెండేసీ మండలాల బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. ఇక జిల్లాలోని ఒక్కో నియోజకవర్గానికి ఒక్కో డిప్యూటీ ఇంజనీర్ అవసరముండగా ఇద్దరు డిప్యూటీ ఇంజనీర్లు మాత్రమే ఉన్నారు. మండలాల, నియోజక వర్గాల విస్తీర్ణం అధికంగా ఉన్న నేపథ్యంలో అరకొరగానున్న అధికారుల ద్వారా పర్యవేక్షణ పూర్తి స్థాయిలో కావడం లేదని తెలుస్తోంది.

● లబ్ధిదారులను ప్రోత్సహిస్తున్నాం..

(రాజేశ్వర్, ప్రాజెక్టు డైరెక్టర్, హౌసింగ్ శాఖ, నిర్మల్)

జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం అర్హులును గుర్తించాం. కొన్ని చోట్ల నిర్మాణ పనులు ప్రారంభించాం. మరికొన్ని చోట్ల మార్కింగ్ చేసే కార్యక్రమం కొనసాగుతోంది. ఇళ్లు మంజూరైన వారు నిర్మాణాలు ప్రారంభించేలా ప్రోత్సహిస్తున్నాం. పనులు ప్రారంభించిన వారికి నిబంధనల ప్రకారం బిల్లులు మంజూరు చేస్తున్నాం.







ఆయిల్ పామ్‌పై.. ఆశలు

- ఆశాజనకంగా ధరలు
- కోతకు వచ్చిన గెలలు
- ఇప్పటికే మొదలైన అమ్మకాలు
- మొదటి దశలో 1500 ఎకరాల సాగు పూర్తి

నిర్మల్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ జిల్లాలో ప్రయోగాత్మకంగా సాగు చేసిన ఆయిల్ పామ్ పంటపై ఆశలు రెట్టింపవుతున్నాయి. మొదట్లో ఆయిల్ పామ్ పంట సాగుకు వెనుకాడిన రైతులు అధికారులు, ప్రజా ప్రతినిధుల సూచనల మేరకు ఆ పంట సాగు కోసం ఉపక్రమించారు. ముఖ్యంగా ఆయిల్ పామ్ పంట సాగుకు ఇక్కడి భూములు యోగ్యంకావన్న అపోహలు అప్పట్లో ఉండేవి. అయితే సంబంధిత అధికారులు రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించడం, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా ఆయిల్ పామ్ సాగయ్యే ఖమ్మం, తదితర జిల్లాలకు సైతం అగ్రిటూర్ కింద తీసుకువెళ్లి అవగాహన పెంపొందించారు. దీంతో 2021-2022 సంవత్సరంలో రైతులు మొత్తం 1500 ఎకరాల్లో ఆయిల్ పామ్ పంటను సాగుకు ఉపక్రమించారు. ఆ తరువాత దశల వారీగా ఉద్యానవన శాఖ అధికారుల కౌన్సెలింగ్‌తో రైతులు ఆయిల్ పామ్ పంట సాగుకు ముందుకు వచ్చారు. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం 8,283 ఎకరాల్లో ఆయిల్ పామ్ పంటను రైతులు సాగు చేస్తున్నారు. మొత్తం 3,644 మంది రైతులు ప్రస్తుతం ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తున్నారు. ఈ పంట సాగుతో పాటు అంతర పంటల సాగును కూడా కొనసాగిస్తున్నారు. ఇదిలా ఉండగా మొదటి దశ కింద సాగు చేసిన 1500 ఎకరాల్లో ఆయిల్ పామ్ గెలలు కోతలు రావడంతో వాటి అమ్మకాల ప్రక్రియ కోసం ఇటు ఉద్యానవన శాఖ అటు సంబంధిత కంపెనీ కొనుగోళ్ల చర్యలకు శ్రీకారం చుట్టాయి. కొద్ది రోజుల క్రితమే ఆయిల్ పామ్ పంట కొనుగోళ్ల ప్రక్రియ మొదలైంది. ఇప్పటి వరకు జిల్లాలో ఆయిల్ పామ్ గెలలను విక్రయించిన 59 మంది రైతులకు దాదాపు 11.68 లక్షలు వారి ఖాతాల్లో జమకావడం విశేషం. ప్రస్తుతం సంబంధిత కంపెనీ టన్ను ఆయిల్ పామ్ గెలలకు రూ.18,000లు చెల్లిస్తోంది. మొత్తం మొదటి దశ పంటను కొనుగోలు చేసేందుకు సదరు కంపెనీ చర్యలు చేపట్టింది. సంబంధిత ఉద్యానవన శాఖ అధికారులు ఇటు సాగు ప్రక్రియను అలాగే పంట కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారు.

అనుమానంగానే సాగుకు సిద్ధం

కాగా ఈ ప్రాంతంలో ఆయిల్ పామ్ పంట సాగుకు అనుకూలమైన భూములు లేవన్న అపోహలు నెలకొన్నాయి. ఇక్కడి నేల స్వభావం ఆయిల్ పామ్ పంటకు అనుకూలం కాదన్న భావనతో మొదట్లో చాలా మంది రైతులు ఆయిల్ పామ్ పంట సాగుకు వెనుకాడారు. అయితే అప్పటి మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ప్రోద్బలంతో ప్రీ యూనిక్ కంపెనీ ఆయిల్ పామ్ పంటను సాగు చేసేందుకు రైతులు ముందుకు వచ్చారు. మొదట కొన్ని ఎంపిక చేసిన గ్రామాల్లోనే ఈ పంట సాగుకు ప్రణాళికలు రూపొందించారు. అయితే మొదట్లో సందేహాలు వ్యక్తం చేసిన రైతులందరికీ అధికారులు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడమే కాకుండా కొనుగోళ్ల విషయంలో రైతులకు భరోసా కల్పించారు. నిర్మల్ ప్రాంతంలోనే ఆయిల్ పామ్ పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవడంతో దాదాపు 10వేల ఎకరాల్లో ఈ పంటను సాగు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే దశల వారిగా కొన్నికొన్ని ప్రాంతాల్లో ఈ పంటను సాగు చేయాలని నిర్ణయించారు. దీనికి అనుగుణంగానే మొదటి దశ పంట ఇప్పటికే చేతికి వచ్చింది. అయితే పరిశ్రమ ఏర్పాటు కాకపోవడంతో రైతులు కొనుగోళ్ల విషయంలో ఆందోళనకు గురయ్యారు. అయితే పంట సాగును చేపట్టిన సదరు ప్రైవేటు కంపెనీ పంటను తామే కొనుగోలు చేస్తామని ముందుకు రావడమే కాకుండా కొనుగోలు ప్రక్రియను సైతం చేపట్టింది.

ఆయిల్ పామ్ పరిశ్రమపై సందేహాలు

అయితే నిర్మల్ జిల్లాలోని పాక్ పట్ల గ్రామం వద్ద ఆయిల్ పామ్ పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు ప్రైవేటు సంస్థ ముందుకు రావడమే కాకుండా ఓ వైపు పంట సాగును ప్రోత్సహిస్తూనే మరోవైపు పరిశ్రమ నిర్మాణ పనులను కూడా చేపట్టింది. అయితే ఈ పరిశ్రమ కోసం ఎంపిక చేసిన స్థలంపై వివాదాలు ఏర్పడడంతో పరిశ్రమ నిర్మాణానికి సంబంధించి పలు అనుమానాలు మొదలయ్యాయి. పరిశ్రమ నిర్మాణం జరగకపోతే సాగు చేసిన పంట కొనుగోలుపై రైతులు ఆందోళనకు గురయ్యారు. వీరంతా జిల్లా కలెక్టర్‌కు తమ గోడును వెల్లబోసుకున్నారు. అలాగే ఎమ్మెల్యేతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులను కలిసి తమ సమస్యలను వివరించారు. ఇక్కడి ప్రజా ప్రతినిధులు, ఉద్యానవన శాఖ అధికారులు సంబంధిత పరిశ్రమ యాజమాన్యంతో చర్చించి పంట పరిశ్రమతో సంబంధం లేకుండా పంట కొనుగోలు చేయాలంటూ సూచించారు. దీంతో పరిశ్రమ యాజమాన్యం పంట కొనుగోలు చేసేందుకు ముందుకు రావడమే కాకుండా ఈ పంట సాగును మరింత ప్రోత్సహిస్తామని, తాము కొనుగోలు చేసిన పంటను ఖమ్మం జిల్లాలోని తమ పరిశ్రమకు తరలిస్తామంటూ కూడా ప్రకటించారు. దీంతో మొదటి పంట కొనుగోలు ప్రక్రియ ఎట్టకేలకు మొదలవ్వడమే కాకుండా ఈ కొనుగోలుకు సంబంధించిన డబ్బులు రైతు ఖాతాల్లో కూడా జమ అవుతున్నాయి.

ఈ ఏడాది లక్ష్యం 4,500ల ఎకరాలు

- బీవీ రమణ, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, నిర్మల్

జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను 4,500ల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇందులో భాగంగా ఇప్పటికే 1,900ల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేసేందుకు రైతులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. దాదాపు 400ల ఎకరాల్లో ప్లాంటేషన్ కూడా పూర్తయింది. ఆయిల్ పామ్ సాగుతో మొక్కలు నాటిన 4 ఏళ్ల నుంచి 30 ఏళ్ల వరకు దీర్ఘకాలం పాటు రైతులకు ప్రతీ నెల ఆదాయం సమకూరుతోంది. జిల్లా వ్యాప్తంగా తొలి విడతలో ఆయిల్ పామ్ సాగు చేసిన రైతుల తోటల్లో పంట దిగుబడులు వస్తున్నాయి. ఈ ప్రాంతంలో పరిశ్రమ ఏర్పాటు కాకపోయినా రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కొనుగోలు కేంద్రాలను నిరంతరం కొనసాగిస్తాం.

సీసీ కెమెరాతో ప్రత్యేక నిఘా

- శ్రీనగర్ కాలనీలో 30 సీసీ కెమెరాల ఏర్పాటు
- జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల



సీసీ కెమెరాలు ప్రారంభిస్తున్న జిల్లా ఎస్పీ

నిర్మల్‌టౌన్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో శనివారం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ హాజరై, 30 సీసీ కెమెరాలను అధికారికంగా ప్రారంభించారు. అనంతరం హనుమాన్ మందిరం దర్శించుకుని ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ... సీసీ కెమెరాలు నేరాల నివారణకు ప్రధాన అయుధమన్నారు. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని పేర్కొన్నారు. ప్రతి వీధి, ప్రతి మూలలో నిఘా పెంచేందుకు వీటి పాత్ర కీలకమని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే ప్రజల సహకారంతో 10,000ల సీసీ కెమెరాల ఏర్పాటు చేయగా, ఇవన్నీ జియో ట్యాగింగ్ ద్వారా కమాండ్ కంట్రోల్ కేంద్రానికి అనుసంధానించామని వివరించారు. పట్టణంలోని ప్రధాన ప్రాంతాలపై సీసీ కెమెరాల నిఘాను మరింత పటిష్టం చేస్తామన్నారు. ఇప్పటికే పట్టణంలోని బస్టాండ్‌లలో, ఆలయాల వద్ద, మసీదుల వద్ద, మార్కెట్‌ల వద్ద, ప్రజలు రద్దీగా ఉండే ప్రదేశాల్లో, ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాల నిఘా విస్తృతం చేసినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇంకా సీసీ కెమెరాల నిఘాను కట్టుదిట్టం చేస్తామని తెలిపారు. ఈ మధ్యనే జ్యువెలరీ చోరీ, షట్టర్ లిఫ్టింగ్ కేసుచేదనలో కెమెరాలు చాలా కీలక పాత్రను పోషించాయి. కార్యక్రమంలో కొంతమంది శ్రీనగర్ కాలనీ వాసులు మాట్లాడుతూ... జిల్లాలో ఎస్పీ చేసే కార్యక్రమాలను ప్రస్తావించారు. రాష్ట్రంలో ఏ జిల్లాలో కూడా లేనటువంటి కొత్త కార్యక్రమాలైన పోలీస్ అక్క, నారీశక్తి, శివంగి మహిళా బృందం, మిషన్ గంజా గస్తీ కార్యక్రమాలు చాలా అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిలతో పాటు పట్టణ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్సైలు సంజీవ్, సందీప్, అజయ్, మహిళా ఎస్సై శ్రావణి, ఇంకా ఇతర పోలీస్ సిబ్బంది, కాలనీ అధ్యక్షులు భాను చందర్, పెద్ద ఎత్తులో కాలనీ వాసులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెడల్స్

నిర్మల్ రూరల్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ పరీక్షలలో చాణక్య పాఠశాల 35 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సాధించారని పాఠశాల డైరెక్టర్ సిహెచ్.వెంకట్ రెడ్డి, టి. ప్రమోద్ రావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నాలుగవ తరగతికి చెందిన విద్యార్థి చిత్ర శివ ఎస్‌వోఎస్ ఒలంపియాడ్‌లో జోనల్ లెవెల్ సిల్వర్ మెడల్ సాధించినందుకు పాఠశాల తరఫున ప్రత్యేకంగా అభినందించారు. హరీష్ కుమార్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లాలో రక్షాబంధన్ వారోత్సవాలు

నిర్మల్ రూరల్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని వారం రోజులపాటు రక్షాబంధన్ వారోత్సవాలను నిర్వహించనున్నట్లు స్వప్న మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు శశికాంత్ తెలిపారు. వారోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొనాలని తెలిపారు. 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు సుమారు లక్ష కరపత్రాలను పంపిణీ చేసేందుకు కార్యక్రమాన్ని తీసుకున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ గాయత్రి మంత్రాన్ని పఠిస్తూ, కోటి హనుమాన్ చాలీసా పారాయణంలో పాల్గొనాలని తెలిపారు. నేటి సమాజంలో యువత చెడుదారిలో నడుస్తున్న తరుణంలో వారిలో మార్పు తీసుకువచ్చేందుకే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.

నేడు జిల్లాకు మీనాక్షి నటరాజన్

- స్థానిక ఎన్నికల ముందు పార్టీ కసరత్తు
- పార్టీ శ్రేణులు నేతలను ఏకం చేసే ప్లాన్
- పాదయాత్ర, పార్టీ శ్రేణులతో సమీక్ష
- కార్యకర్తల తరలింపునకు సన్నాహాలు



సమావేశం కోసం ఏర్పాట్లను పరిశీలిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

నిర్మల్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ల జిల్లా పర్యటన ఖరారైంది. అది, సోమవారాల్లో నిర్మల్ జిల్లాలో వీరి పర్యటన జరగనుంది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పార్టీ నేతలు, కార్యకర్తలను ఏకం చేసే ప్రణాళికలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలుస్తున్నది. జనహిత పేరిట నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు స్థానిక ఎన్నికలకు పార్టీ కేడర్‌ను సమయుక్తం చేసేందుకు పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తున్నది. ఇందులో భాగంగానే ఆమె నిర్మల్ జిల్లా పర్యటనకు వస్తున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

మీనాక్షి టూర్ ఇలా...

టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌ల పాదయాత్ర ఆదివారం సాయంత్రం జగిత్యాల జిల్లా నుంచి నిర్మల్ జిల్లాలోని ప్రవేశిస్తుంది. సాయంత్రం ఐదు గంటలకు ఖానాపూర్ మండలంలోని బాదనకుర్తి చేరుకున్న అనంతరం ఆమె పార్టీ జెండాను ఆవిష్కరిస్తారు. బాదనకుర్తి నుంచి సుర్జాపూర్, మస్కాపూర్ మీదుగా ఖానాపూర్‌లో పదికిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగుతుంది. ఖానాపూర్ పట్టణంలో తెలంగాణ చౌక్‌లో పాదయాత్ర ముగించి ఖానాపూర్‌లోని జేకే ఫంక్షన్ హాల్‌లో రాత్రి బస చేస్తారు. నాల్గవ తేదీన ఉదయం ఖానాపూర్ బస్టాండ్, పోలీస్ స్టేషన్, ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో శ్రమదానం కార్యక్రమం నిర్వహిస్తారు. అనంతరం మధ్యాహ్నం జేకే ఫంక్షన్ హాల్‌లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించనున్నారు.

పార్టీలో సమన్వయం కోసం...

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న విభేదాలను పరిష్కరించే దిశగా ఆమె కీలక సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిసింది. నిర్మల్ జిల్లాలో డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు, మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, ఖానాపూర్‌లో ఎమ్మెల్యే బొజ్జు పటేల్, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణ, ముథోల్, నియోజకవర్గంలో నియోజకవర్గ ఇన్‌చార్జి నారాయణ రావు పటేల్, మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి నడుమ తీవ్రస్థాయిలో విభేదాలు ఉన్న విషయం తెలిసిందే. స్థానిక ఎన్నికలకు ముందు ఈ పరిస్థితి కొనసాగితే ప్రతికూల ఫలితాలు వచ్చే అవకాశం ఉన్నందున నియోజకవర్గాల వారీగా నేతలు అందరితో సమన్వయం చేసే చర్యలు తీసుకుంటారని తెలుస్తున్నది. ఆ తర్వాత నేతలు కార్యకర్తలను సమన్వయం చేసే బాధ్యతలను నియోజకవర్గాల వారీగా ముఖ్య నేతలను గుర్తించి వారికి అప్పగించనున్నట్లు కూడా సమాచారం.

ఖానాపూర్ : కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావులు ఆదివారం ఖానాపూర్‌లో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో శనివారం స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. క్షేత్రస్థాయిలో ఆమె పాదయాత్ర రూట్ మ్యాప్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పాత బస్టాండ్, తెలంగాణ చౌక్, జేకే ఫంక్షన్ హాల్ ప్రాంతంతో పాటు మస్కాపూర్, సుర్జాపూర్, బాధనకుర్తి గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించారు. అనంతరం ఖానాపూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్మల్ డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావుతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. మహాత్మా గాంధీ నుండి రాహుల్ గాంధీ వరకు పాదయాత్రతోనే కాంగ్రెస్ పార్టీ ప్రజల వద్దకు వెళ్తుందని నిర్మల్ డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు అన్నారు. శనివారం ఖానాపూర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కడెం, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొండుకూర్‌లో అర్హులైన లబ్ధిదారులకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సెక్రెటరీ అరుణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు పొద్దుటూరి సతీష్‌రెడ్డిలు కలిసి రేషన్‌కార్డులు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నేత సతీష్ రెడ్డి మాట్లాడుతూ... గత ప్రభుత్వ పాలనలో 10 సంవత్సరాల నుంచి రేషన్‌కార్డులు ఇవ్వక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆరు గ్యారంటీలతో పాటు అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ నిజమైన ప్రజాప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. కార్యక్రమంలో సంజీవ్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు రేషన్‌కార్డులను అందిస్తున్న సతీష్ రెడ్డి

చివరాయకట్టుకు నీరివ్వాలని డిమాండ్



మాట్లాడుతున్న రైతులు

కడెం, 02.కడెం, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చిట్యాల గ్రామస్థులు శనివారం మండల కేంద్రంలోని ఇరిగేషన్ కార్యాలయంలో కడెం ప్రాజెక్టు కుడి కాలువ ద్వారా చివరి ఆయకట్టు వరకు నీళ్లు ఇవ్వాలని వినతి పత్రం ద్వారా ఇరిగేషన్ అధికారులకు డిమాండ్ చేశారు. కుడి కాలువలో పిచ్చి మొక్కలతో నిండిపోయిందని, గ్రామానికి సాగునీరు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్ బంద్ విజయవంతం

- పరిస్థితి ఉద్రిక్తం
- జేఏసీ నాయకుల అరెస్ట్



అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

ఖానాపూర్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : ఖానాపూర్‌లోని ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో జేఏసీ ఇచ్చిన బంద్ విజయవంతమైంది. శనివారం ఖానాపూర్‌లో పలు వ్యాపార సముదాయాలను, ప్రైవేట్ విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. కాగా ప్రభుత్వ పాఠశాలలు యధావిధిగా నడిచాయి. ఈ సందర్భంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ సాధన సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలను మూసి వేయాలని ఎంఈవో సంధ్యారాణిని కోరగా ఆమె నిరాకరించారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు సెలవు ప్రకటించి బంద్‌కు మద్దతు తెలపాలని జేఏసీ నాయకులు వెళ్లగా అక్కడికి పోలీసులు చేరుకున్నారు. పోలీసులకు జేఏసీ నాయకులకు మధ్య వాగ్వాదం తలెత్తింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో జేఏసీ నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పదిమందిపై కేసు నమోదు చేసినట్లు సీఐ అజయ్‌కుమార్ తెలిపారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ సాధన కోసం శాంతియుత నిరసన చేస్తున్న జేఏసీ నాయకులను పోలీసులు అరెస్ట్ చేయడం సరికాదని జేఏసీ గౌరవ అధ్యక్షులు లక్ష్మణరావు, కో-కన్వీనర్లు ఆకుల శ్రీనివాస్, గంగారావులు అన్నారు.

వ్యక్తి మృతికి కారణమైన నిందితుడి రిమాండ్

నిర్మల్ రూరల్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : మద్యం మత్తులో వాహనం నడిపి వ్యక్తి మృతికి కారణమైన నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు పట్టణ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం... వెంకటాద్రిపేట్‌కు చెందిన అభిషేక్ అనే యువకుడు జూన్ 15న తన స్నేహితులతో కలిసి స్కూటీపై స్వగ్రామానికి వెళ్తున్న సమయంలో బంగల్‌పేట్‌కు చెందిన భైండ్ల స్వామి అనే వ్యక్తి తన పల్సర్ బైక్‌ను మద్యం మత్తులో నిర్లక్ష్యంగా నడిపి అభిషేక్ స్కూటీకి ఎదురుగా ఢీకొట్టినట్లు తెలిపారు. ఈ ఘటనలో అభిషేక్ తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందాడని, దీనికి సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపి నేరస్తుడిని అరెస్ట్ చేసి శనివారం న్యాయస్థానంలో హాజరుపరచి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

మామడ ఏపీఎంగా ఉప్పు మాధురి

మామడ, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : మండల ఐకేపీ ఏపీఎంగా ఉప్పుమాధురి శనివారం బాధ్యతలు స్వీకరించారు. అందుకు సంబంధించిన జాయినింగ్ లెటర్‌ను మండల సమాఖ్య కార్యదర్శి సాయవ్వకు అందజేశారు. వృత్తిపరమైన బదిలీలలో భాగంగా సారంగాపూర్ మండలంలో పనిచేస్తున్న ఆమె బదిలీపై మామడకు వచ్చారు. మాధురిని సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో సీసీలు రాము, భూలక్ష్మి, సవిత, సతీష్, జ్ఞానేశ్వర్ ఉన్నారు.

కోతుల బెడదపై ఫిర్యాదు

నిర్మల్ రూరల్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో కోతుల బెడద పట్టించుకోని అధికారులపై మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ హైదర్ తెలిపారు. మున్సిపల్ అధికారులు, జిల్లా కలెక్టర్, జిల్లా అటవీ శాఖ నిర్లక్ష్యం కారణంగా ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందన్నారు. కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం తెలంగాణ చైర్మన్ ఎంఏ సలీం, జిల్లా చైర్మన్ శ్రీనివాస్, వినోద్ కుమార్, అబ్దుల్ సాదిక్ పాల్గొన్నారు.

సామూహిక సత్యనారాయణ వ్రతాలు

నిర్మల్‌రూరల్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని హరిహర క్షేత్రం మల్లన్న గుట్టలో శ్రావణ శనివారాన్ని పురస్కరించుకొని 108 పీటలతో సామూహిక సత్యనారాయణ వ్రతాన్ని ఏర్పాటు చేసినట్లు ఆలయ ధర్మకర్తలు అల్లోల వినోదమ్మ మురళీధర్ రెడ్డి దంపతులు తెలిపారు. కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ కోశాధికారి వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో గురుస్వాములు దేవేందర్, యువరాజ్, శంకర్, బద్రి, శ్రీను, ఆనంద్, సంతోష్ పాల్గొన్నారు.

ఇష్టారాజ్యంగా ఉపాధ్యాయుల సర్దుబాటు సరికాదు

ఖానాపూర్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల నిర్మల్ జిల్లాలో జరిగిన 128 మంది ఉపాధ్యాయుల సర్దుబాటు ఇష్టారాజ్యంగా చేయడం సరికాదని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నిర్మల్ జిల్లా అధ్యక్షులు భూక్యా రాజేష్ నాయక్ ఆరోపించారు. ఈ మేరకు శనివారం సాయంత్రం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కమిటీ సభ్యులు వారి ఇష్టానుసారంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేశారన్నారు.

కొత్త రేషన్ కార్డుల పంపిణీ

నిర్మల్ రూరల్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని రాంనగర్‌లో గల రేషన్ షాప్ నెంబర్ 27 నందు కొత్త రేషన్‌కార్డులను పంపిణీ చేసినట్లు మాజీ కౌన్సిలర్ తారకవాణి రఘు తెలిపారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ అల్లాడి వెంకట రమణ, ఎమ్మార్వో ఆఫీస్ అర్బన్, సిబ్బంది మహేందర్, గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.

అడెల్లిపోచమ్మ వ్యాపారాలకు వేలం

సారంగాపూర్, ఆగస్టు 2(ఆంధ్రజ్యోతి) : మండలంలోని అడెల్లి మహాపోచమ్మ దేవాలయం వద్ద వ్యాపార సముదాయాలకు శనివారం వేలంపాట నిర్వహించారు. ట్రైబజార్ రూ. 4.18 లక్షలు, ఇడుపుల మేకలు సేకరించే హక్కు రూ. 81 వేలు, కొబ్బరి ముక్కలు పోగుచేయుట రూ.43 వేలు. ఈ వేలం పాటలో వచ్చినట్లు ఆలయ చైర్మన్ బోజాగౌడ్, ఈవో రమేశ్‌లు తెలిపారు. వేలంపాటలో ఆలయ సిబ్బంది, భక్తులు ఉన్నారు.

'ఖాళీలను భర్తీ చేయండి'

నిర్మల్‌రూరల్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల కస్తూర్బా పాఠశాలలో ఖాళీలను గుర్తించి వారికి 1:3 నిష్పత్తిలో నిలిచి ప్రొవిజినల్ లిస్ట్ పెట్టి అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాలను కూడా పరిశీలించినట్లు అభ్యర్థులు తెలిపారు. దాదాపు నెలరోజులుగా అభ్యర్థులు ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం అభ్యర్థులకు శాపంగా మారిందన్నారు. గతంలో సర్వ శిక్ష అభియాన్ పరీక్షలలో 2023లో పరీక్ష రాశామని తెలిపారు. 2023లో ఉద్యోగాలు మిగిలిపోయిన, ఖాళీగా ఉన్న అదే నోటిఫికేషన్ ద్వారా రెండు సంవత్సరాల వరకు ఖాళీ ఏర్పడినట్లయితే వెంటనే భర్తీ చేయాలని 2025 మే 1న కమిషనర్ సర్వ శిక్ష అభియాన్ నుండి ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని సర్క్యులర్ ఆర్డర్ వచ్చినట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకొని వెంటనే కస్తూర్బాలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలన్నారు.

మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు

నర్సాపూర్(జి), ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల అకాల మరణం చెందిన వారి ఆప్తమిత్రుడు బి. మహేష్ (వట్టోలి గ్రామం) కుటుంబానికి ఆపద సమయంలో అండగా నిలిచారు నర్సాపూర్(జి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2003-2004 ఎస్ఎస్‌సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు. చాట్ల శ్రీనివాస్, భోజన్న, నర్వాడే ప్రవీణ్, పాటిల్ జమీర్, గంగాధర్, ప్రణీత్, గణేష్, నవీన్, విలాస్, ధర్మరాజు, ప్రభాకర్, శ్రీనులు కలిసి రూ. 25,000ల ఆర్థిక సహాయాన్ని మహేష్ కుటుంబ సభ్యులకు అందజేశారు.

నేడు దిలావర్‌పూర్‌లో కంటి వైద్య శిబిరం

దిలావర్‌పూర్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో ఆదివారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కంటికి సంబంధించిన అన్ని వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి తదనుగుణంగా ఉచితంగా చికిత్సలు చేయనున్నట్లు వారు తెలిపారు. వైద్య శిబిరంలో ప్రముఖ కంటి వైద్య నిపుణులు పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. మండల ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

పోడురైతుపై వేధింపులు సరికాదు

- అటవీ శాఖ కార్యాలయం ఎదుట సీపీఎం నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

ఖానాపూర్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని తర్లపాడ్‌లో పోడురైతులు బోసు భూమన్నపై అటవీ శాఖ అధికారులు కక్ష సాధింపు చేయడం సరికాదని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం నూతన్ కుమార్ అన్నారు. శనివారం ఆ రైతుకు మద్దతుగా ఖానాపూర్‌లోని అటవీ శాఖ కార్యాలయం ఎదుట సీపీఎం నాయకులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నూతన్‌కుమార్ మాట్లాడుతూ... గత 40 ఏళ్లుగా బోసు భూమన్న తర్లపాడ్‌లో పోడు వ్యవసాయం సాగిస్తున్నారన్నారు. కాగా అటవీ శాఖ అధికారులు ఇటీవల భూమన్న పొలంలో జేసీబీతో గుంతలు తవ్వించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ఎంత వరకు సమంజసం అన్నారు. కార్యక్రమంలో నాయకులు డాకూర్ తిరుపతి, నాగెల్లి నర్సయ్య, సంచుల నారాయణ, శింబు, అభిషేక్, బాధిత రైతు బోసు భూమన్నలున్నారు.

చింతకుంటవాడలో మొక్కల పంపిణీ

నిర్మల్ రూరల్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని చింతకుంట వాడలో మొక్కలను పంపిణీ చేసినట్లు బీఆర్ఎస్ జిల్లా సెక్రటరీ మాజీ కౌన్సిలర్ అడపా పోశెట్టి తెలిపారు. కార్యక్రమంలో కందుల బాబు, బద్రి, రాజేశ్వర్, గుజ్జ పోశెట్టి, శేఖర్ పాల్గొన్నారు.

ఎంజేపీలో 4న అతిథి అధ్యాపకుల కోసం డెమో

నిర్మల్ రూరల్, ఆగస్టు 2 (ఆంధ్రజ్యోతి) : మహాత్మా జ్యోతి బాపూలే డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల కోసం ఈనెల 4న డెమో నిర్వహిస్తున్నట్లు ఆదిలాబాద్ ప్రాంతీయ సమన్వయ అధికారి శ్రీధర్, కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ పత్రిక ప్రకటనలో తెలిపారు. 9505520097 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.